నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 18, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## సూర్య దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ



2 లో..

# పామాయిల్ తోటను పరిశీలించిన ఉద్యానవన శాఖ ఇంచార్జ్ పి.డి

- లోపం ఎక్కడా..? ఎవరిది?
-సూర్య కథనానికి స్పందన
- ఆఫ్ టైప్ మొక్కలను గుర్తించాం
- నివేదికను కమీషనర్ కి అందజేస్తాం
- రైతు నిర్వహణలో లోపం లేదు
- తుది నిర్ణయం ఉన్నతాధికారులదే

సూర్య ఎఫెక్ట్





2 లో..

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
లోపం ఎక్కడా...?, ఎవరిది...? అనే శీర్షికతో సూర్య పత్రిక ప్రచురించిన కథనానికి ఉద్యానవన శాఖాధికారులు స్పందించారు. బుధవారం ఉద్యానవన శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ,డివిజన్ అధికారిణి భారతితో కలిసి మండల పరిదిలోని నారాయణపురంలో గల పుచ్చకాయలు సోమిరెడ్డి,పుచ్చకాయల రమేష్ రెడ్డిల పామాయిల్ తోటలను పరిశీలించారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన సేవలు అందాలి

- నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తిరుమలాయపాలెం ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ
- సిబ్బంది అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం



2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో:** ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

- ప్రజా అవసరాలకై చేపట్టే పనులకు జాప్యం చేయొద్దు
-ఐడిఓసి కార్యాలయములో కలెక్టర్ అధికారులకు సూచనా



2 లో..

**కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )** -ప్రజా అవసరాల కోసం చేపట్టిన పనులు జాప్యం చేయొద్దని, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో రెవిన్యూ, అటవి,పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వ్యవసాయ, మిషన్ బగీరథ, విద్యుత్, మున్సిపల్ కమిషనర్లుతో సమన్వయ సమావేశం నిర్వహించి పెండింగ్ ఉన్న పనులను శాఖల వారిగా సమీక్షించారు.

# కాటికి దగ్గరైన తీరని కష్టాలు

- కన్న కొడుకులే మమ్ములను చంపాలని ప్రయత్నం
- ఆరోగ్యం క్షీణించింది అన్నం పెట్టే దిక్కులేదు.
- ఆడ బిడ్డల వద్దకు చేరిన ఆ వృద్ధ దంపతులు.




2 లో..

**అశ్వాపురం, సూర్యా (మేజర్ న్యూస్)**-తమ పిల్లలే తమను వేధిస్తున్నారంటూ తల్లిదండ్రులు గత సంవత్సరం నుండి అనేకమార్లు పోలీస్ సీఐతో కలిసి కన్నీరు పెట్టిన అవేదనాభరిత స్టోరీ ఇది. వారి ఆవేదన విన్న సీఐ చలించి పోయారు. కన్న బిడ్డలు ఇలా కూడా ఉంటారా..? కని పెంచి పెద్దవారిని చేసి, ప్రయోజకులను చేసిన కన్న తల్లిదండ్రులని అస్తి కోసం సొంత పిల్లలే కొడతారా? చంపేయాలని చూస్తారా..?

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పన, గిరివికాసం బోర్లు తదితర పనులకు జిల్లా స్థాయి కమిటి ఆమోదించినట్లు చెప్పారు.అట్టి అటవీ ప్రాంతాల్లో జరుగుతున్న పనులకు అంతరాయం కల్పించొద్దని అటవీ అధికారులకు సూచించారు.మంజూరు చేసిన పనులు చేపట్టే ముందు ఆయా శాఖల అధికారులు, అటవీ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని చెప్పారు. ఇరు శాఖల మధ్య సమన్వయం వల్ల పనులు సకాలంలో పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఏదేని సమస్య వస్తే తక్షణమే తన దృష్టికి తేవాలని పనులు పెండింగ్ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడతారని చెప్పారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా పనులు జరగాలని చెప్పారు. పిసిసిఎఫ్ వద్ద పెండింగ్ ఉన్న అనుమతుల యొక్క నివేదికల వివరాలు అందచేయాలని చెప్పారు. జూలూరుపాడు, లక్ష్మిదేవిపల్లి మండలాల్లో గిరివికాసం క్రింద మంజూరు చేసిన బోరుబావులకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనులు తక్షణం చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిన మండలాల్లో భూ కేటాయింపులు చేయాలని తహసిల్దారులను ఆదేశించారు. బోరుబావులు వేసేందుకు అటవీ అనుమతులు లేక మంచినీటి సమస్యతో భాదపడుతున్నట్లు గుర్తించిన గ్రామ పంచాయతీల్లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మిషన్ బగీరథ అధికారులకు సూచించారు. మారుమూల గ్రామాల ప్రజలకు సెల్ఫోన్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు టవర్ల నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించు విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డీఓలకు సూచించారు.ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొరకు అవసరమైన అటవీ భూముల అనుమతులకు ప్రతిపాదనలు ఐటిడిఏకు పంపాలని చెప్పారు. అటవీ భూముల్లో పనులు చేపట్టేందుకు తప్పనిసరిగా జిల్లాస్థాయి కమిటిలో ఆమోదించాల్సి ఉంటుందని చెప్పారు. చేపట్టనున్న పనులకు సంబంధించి అటవీశాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలన చేయాలని చెప్పారు. పోడు పట్టాలున్న గిరిజన రైతులు పామాయిల్ సాగుకు బోరుబావులు, విద్యుత్ సౌకర్యం కల్పనకు అటవీ,వ్యవసాయ, రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్, అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు,ఆర్ అండ్ బి ఈఈ భీంలా, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, డిపిఓ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాటికి దగ్గరైన తీరని కష్టాలు

అని ఈ విషయాన్ని జీర్ణించుకోలేని గతంలో పనిచేసిన సి ఐ సి హెచ్ శ్రీనివాస్, ప్రస్తుతం పనిచేస్తున్న పోలీస్ సీఐ జీ. రవీందర్ నేరుగా అలాంటి దౌర్భాగ్యపు కొడుకులను చూడాలని అనుకున్నారు. వారికి బుద్ది వచ్చేలా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అలాంటి దురాగతాలకు పాల్పడితే తల్లిదండ్రులను ఎంత మానసిక వ్యధకు గురవుతారో స్వయంగా పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీంతో నేరుగా వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. ఇంతకీ ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలో అమేర్ధ గ్రామ పంచాయతీకి చెందిన గుజ్జుల విన్నా రెడ్డి, వెంకటలక్ష్మి వృద్ధులకు అన్నం పెట్టే దిక్కులేదు అంటూ ఫిర్యాదు మీడియా ముందు వృద్ధులు తమ బాధలను వెళ్ళబుచ్చారు. ఆయన సంతానం ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమారుడు వెంకటరమణారెడ్డి, పురుషోత్తమపట్నంలో మిగిలిన ఇద్దరు సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి వారి స్వగృహమైన అమేర్ధ గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు కుమార్తెలకు వివాహానంతరం గోపాలపురంలో, ఒకరు మరొకరు అల్లిగూడెం గ్రామంలో నివాసముంటున్నారని ఐదుగురిని పెంచి పోషించి ఆర్థిక స్తోమత సరిగా లేనప్పటికీ ఐదుగురికి వివాహం జరిపించి తల్లిదండ్రులు బాధ్యతగా ఒక ఇంటి వాళ్ళను చేసి వారి బాధ్యతలను నెరవేర్చుకున్నారు. కాయ కష్టం చేసుకుని చిన్న సన్న కారు రైతుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి వృద్ధాప్యం మీద పడుతుంది వారి వయసు 80 సంవత్సరాలు వయసు పైబడి ఉండటంతో వారికి అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ, కన్న కొడుకులు అన్నం పెట్టే దిక్కు లేక ఆకలితో అలమటించి బాధపడుతున్న వారి జీవన సమస్యను స్థానిక పెద్దలకు అనేకమార్లు వివరించినప్పటికి తన ముగ్గురు కుమారులు స్పందించకపోగా, తన రెండవ కుమారుడు తన తండ్రి ముఖంపై దిండు వేసి బలంగా నోరు మూయించి నన్ను చంపటానికి ప్రయత్నం చేశాడని తండ్రి విన్నా రెడ్డి, భార్య మీడియా ముందు కన్నీటి పర్యంత దుఃఖాన్ని మింగుకుంటూవారి బాధను వివరించారు.కొడుకులు కంటే కూతుర్నే మిన్న అంటున్న వృద్ధ దంపతులు సమాజానికి జ్ఞానోదయం కలిగిస్తున్నారు. కొడుకులు ఎన్నో రకాలుగా హింసించసాగారు. వేధింపులకు గురి చేస్తున్నారని, ఐదుసార్లు చంపటానికి ప్రయత్నించారని తెల్పుతూ తండ్రి ఎన్నోసార్లు ఫిర్యాదు చేయాలనుకున్నాడు. కానీ పరువు పోతుందని ఇన్ని రోజులు ఫిర్యాదు చెయ్యలేదని తెలిపాడు. ఈ క్రమంలో ఇటీవల మరోమారు తండ్రితో ఘర్షణ పడి చితక్కొట్టారు. కుమార్తెలు వచ్చి ఇదేంటని ప్రశ్నించడంతో బెదిరింపులకు దిగారు.

**–నాలుగెకరాల కొరకు మమ్మల్ని సైతం చంపాలని కొడుకల కుట్ర**

తన ముగ్గురు కొడుకులకు ఐదెకరాల చొప్పున వాటాలు పంచి పెట్టి తమ కోసం నాలుగెకరాలను దాచి పెట్టుకున్నారు వృద్ధ దంపతులైన గుజ్జుల విన్నా రెడ్డి, వెంకటలక్ష్మిలు. సర్వస్వం సమర్పించినా... ఇంకా కావాలంటూ నరక యాతన చూపిస్తున్నారు. ఒకసారి ఇంటివద్ద ఉన్నప్పుడు ముగ్గురు కొడుకులు తమను ఎలా చంపాలో ఎలా చేయాలో అని ఒకరికొకరు ప్రణాలికలు చేసుకోవడం తాను స్వయాన విని ఖంగుతిన్నానని, నివ్వెర పోయానని తల్లి వెంకటలక్ష్మి కన్నీళ్ల పర్యంతమయ్యారు. మరొక సారి అయితే రెండవ కుమారుడు తన తండ్రి ముఖంపై దిండు వేసి బలంగా నోరు మూయించి నన్ను చంపటానికి ప్రయత్నం చేశాడని వాపోయింది. ఏది ఏమైనా తల్లిదండ్రుల పట్ల ఇంతటి కర్కషత్వం చూపించే కొడుకులకు సరైన బుద్ధి చెప్పాలని ఆ వృద్ధ దంపతులు వేడుకుంటున్నారు.

# 16 వ వార్డ్ ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక 16 అవార్డు లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కోరం కనకయ్య గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యులు జానీ, ఖాదర్, గిన్నారపు జితేందర్ ,మసూద్, రాజయ్య, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, ఊట్ల రామదాసు తదితరులు పాల్గొన్నారు.



## పామాయిల్ తోటను పరిశీలించిన ఉద్యానవన శాఖ ఇంచార్జ్ పి.డి






తోటలో కాపుకు రాని మొక్కల వయస్సు,భూమి తీరు,మొక్కకి మొక్కకు మద్య దూరం తదితరాలను పరిశీలించారు.అనంతరం భాదిత రైతుల నుండి కొంత సమాచారాన్ని సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018బి2019 సంవత్సరంలో ఆయిల్ ఫెడ్ ద్వారా మొక్కలు అందించటం జరిగిందని,4 ఏండ్ల వరకు ఉద్యానవన శాఖా ద్వారా రైతుకు సబ్సిడీ అందించామని, మద్యలో ఆఫ్ టైప్ మొక్కలు వచ్చినప్పుడు కొత్త మొక్కలు సైతం అందించటం జరిగిందన్నారు.తోట నిర్వహణలో ఎటువంటి తప్పిదం లేదని,ఆఫ్ టైప్ మొక్కలను గుర్తించామని, నివేదిక తయారు చేసి ఉన్నతాదికారులకు అందిస్తామన్నారు.తుది నిర్ణయం ఉన్నతాదికారు

## సూర్య దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ

**ఖమ్మం (సూర్య మేజర్ న్యూస్)**

నేటి దినపత్రిక సూర్య క్యాలండర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల మన్ననలను సూర్య పత్రిక పొందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జే.(ఐజేయు)రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రాంనారాయణ,జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు,మురళి,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్,నామా పురుషోత్తం,జనార్ధనాచారి, వేణు,,సూర్య దినపత్రిక బ్యూరో ఇంచార్జి,పసుపులేటి సత్యనారాయణ,మేడి రమేష్ ,పగడాల మధు, యోనా,అతావుల్లా తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన సేవలు అందాలి

ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.

ఆసుపత్రిలో తనిఖీ సమయంలో విధుల్లో లేని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వెలిబుచ్చారు. అనుమతి లేని గైర్హాజరు పై సంజాయిషీకి ఆదేశించాలన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, ఆరు హామీల్లో వైద్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీ పరిమితి పెంపును అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలులోకి తెచ్చిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో పేదలు ఎక్కువగా ఉంటారని, పేదలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు.

మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తిరుమలాయపాలెం ఎంపిడివో సిహెచ్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన మంత్రి పొంగులేటి





-వివిధ సమస్యల పై మంత్రి కి వినతి
-ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన
-రాష్ట్ర రెవెన్యూ,గృహ,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం మండలం లోని వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు.తొలుత బోదులబండ గ్రామంలో నూతన వధువరులను ఆశీర్వదించారు.అనంతరం మాజీ జడ్పీటీసీ మీసా ముత్తయ్య నివాసంలో కార్యకర్త సమావేశంలో పాల్గొన్నారు.మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన నిమ్మగడ్డ నగేష్, ముత్యాలరావు పలు కుటుంబాలను పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియ జేశారు.అనంతరం రాజేశ్వరపురం లో మంత్రి కి సర్పంచ్ దండా పుల్లయ్య పలు సమస్యలను వివరించారు.గ్రామంలోని రైతు వేదిక స్థలం ను సర్వే చేయించి,చుట్టూ ప్రహరీ గోడ ను నిర్మించాలని, మోటాపురం ఎత్తిపోతల పధకం నుంచి రాజేశ్వరపురం చెరువును నింపాలని కోరారు. నూతనంగా నిర్మించి వాటర్ ట్యాంక్ పైపులైను కనెక్షన్ ను ఇప్పించాలని కోరారు. గ్రామంకు మంజూరైన సిసి రోడ్ల పనులను వెంటనే చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య,నాయకులు శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు,నెల్లూరి భద్రయ్య,వెన్నుపూసల సీతారాములు,గరిడేపల్లి రామారావు,వంగవీటి నాగేశ్వరరావు,బచ్చలకూరి నాగరాజు,మైసా శంకర్,జెర్రిపోతుల అంజని, కట్టుకోల సుధాకర్, ముత్తినేని వీరయ్య, అనంతు నాగేందర్ గౌడ్, కడియాల నరేష్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు



వైరాసూర్యమేజర్ న్యూస్::

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు క్రీస్తు శేషులు నంద మూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారము వైరా మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులను కిలారు సురేందర్. ఏర్పాటుచేసిన రమేషానికి విచ్చేసిన వైరా నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఎన్టీఆర్ వర్ధంతిని ఈ సంవత్సరం కూడా ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నామని కావున ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే మండల నాయకులు ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులు హాజరవ్వాలని తదుపరి జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోనికి హాజరైన వారు మాజీ సొసైటీ అధ్యక్షులు మందలపు మధుసూదన్ రావు ప్రచార కార్యదర్శి మేదరమెట్ల పూర్ణచంద్రరావు ఉయ్యూరి అప్పారావు పట్టణ అధ్యక్షులు మన్నంపల్లి ప్రదీపు మధ్యనే రామారావు మోత్కూరు వెంకటేశ్వరావు. మురళి రమేష్. చావాకాంతారావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన నెల్లూరి వీరభద్రం



-కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
-పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించిన మంత్రి

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నెల్లూరి వీరభద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, రాష్ట్ర రెవెన్యూ,హైజింగ్ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గట్టుసింగారం గ్రామం రాగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకురాలు వెల్లంపల్లి కాంతమ్మ నివాసం కు మంత్రి వెళ్ళగా కాంతమ్మ, నెల్లూరి వీరభద్రం కుటుంబం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నెల్లూరి వీరభద్రం, ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడం కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేశారని,భారీ మెజారిటీతో విజయం వచ్చే విధంగా కృషి చేశారని అన్నారు. మీరిచ్చిన ఈ గౌరవం ఎన్నడూ మరువలేనిదని అన్నారు. మీ కృషికి ఫలితం దక్కే విధంగా మేము పనిచేస్తామని, ప్రజారంజకంగా పరిపాలన అందిస్తామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామినిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉంటుందన్నారు. అందుకే గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పాత, కొత్త పార్టీ నాయకులందరిని గౌరవిస్తామని, కష్టానికి తగిన ప్రతిఫలం కాంగ్రెస్ అందిస్తుందని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, చరణ్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, పెండ్ర అంజయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, జూకూరి గోపాల్, సుధాకర్ రెడ్డి, వడ్డియా సెట్రామ్ నాయక్, సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మునుగంటి రాములు, గట్టుసింగారం సర్పంచ్ నెల్లూరి ఖాదర్ బాబు, ఆలేటి రాంబాబు, కాంతారావు, గుడిపల్లి రాధాకృష్ణ, వీరారెడ్డి, చాట్ల సత్యనారాయణ, సుధాకర్, హనుమారెడ్డి, కొమ్ము ప్రసాద్, కిన్నెర సైదులు, పాపారావు, ఉమా, రెడ్డిబోయిన రమణ, నాగిరెడ్డి, పాషా,ఉదయ్, లోడిగ రమేష్, రవి, శేషిరెడ్డి, రాములు, బానోతు సుఖ్య తదితరులు హాజరైయ్యారు.

# ఘనంగా సాదం హన్విక జన్మదిన వేడుకలు



వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరా మున్సిపాలిటీ పరిధి లోని ఐదవ వార్డ్ లో ఉంటున్న 10 టీవీ రిపోర్టర్ సాధం సాయి శైలజ దంపతుల కూతురు సాధం హన్విక నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం వైరాలో సాయిబాబా మందిరము నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు వురు సాదం హన్విక నాయుడిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వైరా మున్సిపాలిటీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ,మాదినేని దుర్గాప్రసాద్ , రంగా సత్యనారాయణ, రంగా వాసవి ,సాదం రాములమ్మ, పుప్పాల అనంతరామయ్య, వై బుచ్చి రామారావు నల్లమోతు లక్ష్మీనారాయణ ,మాదినేని లక్ష్మణ్, నవీన్ ఉన్నారు.

# వై.ఎస్ రాజారెడ్డి వివాహానికి ఎమ్మెల్యే మట్టాకు ఆహ్వానం

- ఆహ్వానించిన మాజీ జెడ్.పి చైర్మన్ గడిపల్లి కవిత



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు, స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మనవడు వై.ఎస్ రాజారెడ్డి వివాహము ఫిబ్రవరి 17న రాజస్థాన్ రాష్ట్రంలో జరగనున్న సందర్భ ంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి ని మాజీ ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గడిపల్లి కవిత ,వైఎస్ షర్మిల తరపున పెండ్లి శుభలేఖను అందజేశారు. వివాహానికిబ విచ్చేసి నూతన వధూవరులు రాజారెడ్డి, ప్రియా దంపతులను ఆశీర్వదించవ లసి నదిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ తెలంగాణ వైయస్సార్ పార్టీ సత్తుపల్లి మండల అధ్యక్షుడు శ్రీరామ వెంకటేశ్వ రరావు, శ్రీరాముల వెంకటేశ్వర్లు, శ్రీరాముల జానకి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# నరుకుళ్ళకు నివాళ్ళులర్పించిన మువ్వా



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిదిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన నరుకుళ్ళ లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందాడు.బుధవారం సత్తుపల్లి పర్యటనలో భాగంగా బేతుపల్లి గ్రామానికి చేరుకున్న మాజీ డిసిసిబి చైర్మన్ ,టీ.పి.సి.సి మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు నరుకుళ్ళ లక్ష్మీనారాయణ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మువ్వా వెంట దొడ్డా అమ్ములు (రాజేంద్రప్రసాద్) ,దొడ్డా కిషోర్ , ధారావత్ నాగరాజు , భాస్కర్, బేతపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

**-నేడు ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా బైక్ ర్యాలీ**

**-అన్నదాన కార్యక్రమంను జయప్రదం చేయండి**

**-నగర అధ్యక్షులు వద్దెం విజయ్ విజ్ఞప్తి**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 17 ఖమ్మం నగరం తెలుగుదేశం పార్టీ ఖమ్మం నగర అభిమానులకు డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, కుటుంబ సభ్యులకు నమస్కారములు నేడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగర తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కాలబడ్డు లోని అన్న ఎన్ టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి తర్వాత భారీ బైక్ ర్యాలీ కలదు ఈ ర్యాలీ ఉదయం 9 గంటల 30 నిమిషాలకు పెవీలియన్ గ్రౌండ్ నుండి బయలుదేరి ఖమ్మం నగరంలో ప్రధాన సెంటర్ల నుండి ర్యాలీ జరుగుతుంది. అనంతరం శ్రీ టౌన్ ఏరియాలో సెయింట్ జోసెఫ్ స్కూల్ ఎదురు



రోడ్డు పెట్రోల్ బంక్ పక్కన శ్రీనివాసనగర్ లో ఉదయం 11 గంటలకు నుంచి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును ర్యాలీ, అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొంటారు కావున అన్న ఎన్టీ ఆర్ అభిమానులందరు తెలుగు దేశం కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనగలర కోరుతున్నాను.

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- గురుకుల పాఠశాల లో ఐదవ తరగతి ప్రవేశానికి ఈనెల 20 వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎర్రుపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సంవత్సరం గురుకుల పాఠశాలలో చదవటానికి అర్హులైన ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు.

## రామయ్య కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు రామయ్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన దశదిన కర్మకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు.

## సొసైటీలో ఎరువులు ను పరిశీలించిన వ్యవసాయ అధికారి



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-

మండల పరిధిలోని ఎర్రుపాలెం అయ్యవారిగూడెం సొసైటీ లో ఎరువుల ను జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల బుధవారం ఎరువుల కు సంబంధించిన రికార్డును పరిశీలించారు, సిబ్బందికి రికార్డుల భద్రపరచాలని సూచించారు.

అనంతరం అయ్యవారి గూడెం గ్రామంలో పంట పొలాలకు వెళ్లి మిర్చి, మొక్క జొన్న పంటల ను పరిశీలించి రైతులకు పలు సూచన సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి,సర్పంచ్ గోసు రామారావు, ఏఈ.ఓ శ్రీకాంత్ ,సెక్రటరీ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని అశ్వీర్వదించిన మట్టా దయానంద్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పెనుబల్లి మండలంలోని మండాలపాడు గ్రామానికి చెందిన చిన్నారి వేదశ్రీ అన్నప్రాసన వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వి య్యం బంజర గ్రామానికి చెందిన చీపి నరసింహారావు తల్లి దశ దిశ కర్మకు హాజరైయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా నిరంజన్,వంగా విజయకుమారి, ఈడ కమలాకర్, పంది వెంకటేశ్వరరావు, కాక వెంకటేశ్వర్లు, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా వెంకటేశ్వర్లు,పిల్లి నవజీవన్, చిలుకుబత్తుల చెన్నారావు, జిల్లెల్ల నరసింహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యన్ పుట్టినరోజు వేడుకలకు హాజరైన ముప్వా




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పుట్టినరోజు వేడుకలకు మాజీ డిసిసిబి చైర్మన్ టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయ్ బాబు హాజరయ్యారు. పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామంలో చీకటి రమేష్, జ్యోతిల మనుమడు ఆర్యన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారి ఆర్యన్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుచీకటి రామారావు, చీకటి అజిత్, మువ్వా అశోక్, హరి, ధరావత్ నాగరాజు, దొడ్డ అమ్ములు, దొడ్డ కిషోర్, భాస్కర్తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు బట్టల పంపిణీ




ఎర్రుపాలెం సూర్య మెజర్ న్యూస్ :-

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో ఉన్న సుదర్శన్ ఫౌండేషన్ చర్చి నందు పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో బుధవారం 65 మంది వృద్ధులకు దుస్తులను సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, రిటైర్డ్ ఏ.ఎస్సై కోదండ రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు బట్టలు అందజేయటం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి వెంకటరెడ్డి,బాణాల శ్రీనివాసరావు, బాణాల మోహన్ రావు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 17)లో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. శైలజా తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీఎంఆర్‌ఈఐఎస్ తెలంగాణ. సీజీజీ.జీవోవీ.ఇన్ లేదా టీఎంఆర్‌ఈఐఎస్ మొబైల్ యాప్ ద్వారా చేసుకోవచ్చున్నారు. ప్రవేశాలను ముందొచ్చిన ముందు ప్రతిపాధికన కేటాయించటం జరుగుతుందన్నారు. మైనార్టీ గురుకులంలో 5వ తరగతిలో 80 సీట్లు గాను 60 సీట్లు మైనార్టీలకు, ఇతరులకు 20 సీట్లు కేటాయించటం జరిగిందన్నారు.6,7,8 తరగతులలో ఖాళీలుంటేముందు దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఇంటర్ ఫస్ట్‌ఇయర్‌లో ప్రవేశాలకు 10వ తరగతిలో మార్కులు ఆధారంగా ప్రవేశాలు కల్పించటం జరుగుతుందన్నారు.ఎంపీసీలో 40 సీట్లకు గాను 30 సీట్లు మైనార్టీలకు, 10 సీట్లు ఇతరులకు,బైపీసీలో 30 సీట్లు మైనార్టీలు,10 మందికి ఇతరులకు సీట్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేది వరకు చేసుకోవచ్చని తెలిపారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



### –ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ ):–ఐటిడిఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఏకలవ్య మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చదువుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. బుధవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు, ఏకలవ్య మోడల్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని ,విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు వారికి ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలల పిల్లలతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, పిల్లలకు యూనిఫామ్ కుట్టుటకు టెండర్ల ద్వారా గురుకులం ఆర్ సి ఓ వెంకటేశ్వర రాజు కమిటీ సభ్యుల సమక్షంలో పిల్లలకు యూనిఫామ్ కొట్టుటకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. మొత్తం ఎనిమిది ఏకలవ్య మోడల్ పాఠశాలలో చదివే పిల్లలకు సామాన్లు అతి త్వరలో పిల్లలందరికీ అందే విధంగా సరఫరా చేస్తామని, సంబంధిత పాఠశాలలో ఎంతమంది పిల్లలు చదువుతున్నది, వాటి వివరాలు వెంటనే కమిటీ సభ్యులకు, గురుకులం ఆర్సిఓ కార్యాలయానికి పంపించాలని, టెండర్ దారులు సాధ్యమైనంత తొందరగా శాంపిల్స్ ప్రకారము కమిటీ సభ్యులకు చూపిన సామాన్లను మాత్రమే సరఫరా చేయాలని, వస్తువులు ఏమైనా నాసిరకంగా ఉన్నట్లు సంబంధిత ప్రిన్సిపాల్ లు ద్వారా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీ దారుల యజమానులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎప్పుడూ ఎక్కడ టెండర్లు దాకాలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏ టి డి ఓ శ్రీమతి రూప దేవి, ఈ ఎం ఆర్ ఎస్ చర్ల ప్రిన్సిపాల్ శ్రీమతి శకుంతల కార్యాలయం పర్యవేక్షకుడు కృష్ణార్జునరావ్, ఖమ్మం, భద్రాచలం ఏజెన్సీ యజమానులు మరియు కార్యాలయం సిబ్బంది చంటి, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోసగాళ్లను నమ్మకండి



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– అనారోగ్య కారణాలతో విధి నిర్వహణ చేయలేని సింగరేణి ఉద్యోగుల కోసం సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, అక్రమాలకు తావు లేకుండా నిర్వహిస్తున్నామని, ఎవరైనా మోసగాళ్లు డబ్బు తీసుకొని అన్ ఫిట్ చేస్తామని ప్రలోభ పెడితే వాటిని నమ్మొద్దని సింగరేణి సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులందరినీ సింగరేణి సంస్థ నిర్వహించే మెడికల్ బోర్డులో నిపుణులైన వైద్యులు పరీక్షించి అన్ ఫిట్ చేయడం జరుగుతుందన్నారు. అన్ ఫిట్ అయిన వారి స్థానంలో కారుణ్య నియామకాలను వెంటనే చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా మోసగాళ్లు మాయమాటలు చెప్పి తాము అన్ ఫిట్ చేయిస్తామని చెబితే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని.. అలాంటి వారి పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కార్మికులకు సూచించారు.కార్మికుల్ని వంచిస్తున్న ఇటువంటి మోసగాళ్ల సమాచారాన్ని విజిలెన్స్ విభాగం దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి మోసగాళ్లపై నిఘా పెట్టాల్సిందిగా పోలీసు శాఖను కూడా అప్రమత్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు పూర్తి పారదర్శకంగా జరుగుతోందని, ఇప్పటికే సుమారు 16,000 మంది వారసులకు ఉద్యోగాలు కూడా కల్పించడం జరిగిందన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు ఐఎఫ్ టీయూ ధర్నా

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మోటారు రంగ కార్మికలపై 106/2 హిట్, డ్రైవ్ చట్టాన్ని వెంటనే రద్దు చెయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ వర్కర్సు యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బుధవారం టేకులపల్లిలో ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం జిల్లా నాయకులు జరుపుల సుందర్ అధ్యక్ష జరిగిన సభలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి పాల్గొని మాట్లడుతూ.. కేటిసి నుంచి ఇల్లందు, కొత్తగూడెంకు డంపింగ్ టిప్పర్లు బిపిఎల్ తిరిగే టిప్పర్ల డ్రైవర్లు విధులు బహిష్కరించి నిరసనల్లో పాల్గొనడం అందుకు ఓనర్లు సహకరించడం అభినందనీయమన్నారు. మోటారు రంగంపై ఆధార పడి జీవిస్తున్న లక్షలాది మంది డ్రైవర్ లను ఇప్పటికే చెయని నేరాలకు , డ్రైవర్లను దోషులుగాచేసి పో లీసులు , ఆర్ టి ఓ అధికారులు, కేసులు బనాయించి, శిక్షలు వేస్తున్నారన్నారు.కెంద్రప్రభుత్వం మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రమాదం జరిగిన డ్రైవరుకు, రక్షణ కల్పించకుండా నూతన చట్టాల పెరుతొ, శిక్షలు విధించడం చాల దుర్మార్గం మైనదిగా ఆవేదన చెందారు. ప్రభుత్వం తీసుకవచ్చిన 106/2 హిట్, డ్రైవ్ చట్టంగురించి సంబందించిన రవాణా అధికారులు డ్రైవర్లకు అవగాహనకల్పించడాం లేదన్నారు. కెంద్రం రాష్ట్ర రవాణా యంత్రంగా బాధ్యతగా స్పందించాలని లెనియెడల అన్నిరకాల మోటారు రంగ కార్మికులను ఐక్యం చెసి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ముత్తయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతులు, బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు లకావత్ నరేష్, కుంజ వీరభద్రం, మదార్, కోటేష్, రఘు, చింటూ, రాజేష్, రవీందర్, రామ్ కోటి, చంటి, జోగ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.




### యునైటెడ్ ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)– సారపాకలోని సుందరయ్యనగర్ కాలనీలోని ఏసుక్రీస్తు ప్రార్ధనా మందిరంలో సేవచేస్తున్న సేవకులు, ఫాస్టర్లో కూడిన బూర్గంపహాడ్ యునైటెడ్ ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని బుధవారం ఏర్పాటు చేసుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా ఫాస్టర్ సీహెచ్.జాన్సన్, ప్రధాన కార్యదర్శిగా కె.మహేష్,కోశాధికారిగా కళ్యాణ్ కుమార్ పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తామని నూతన కమిటీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఫాస్టర్లు, సేవకులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోండి : తహసిల్దార్



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఓటు నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 6 వ తేదీతో ముగుస్తుందని టేకులపల్లి తహసీల్దార్ కృష్ణవేణి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు . నవంబర్ 2020 నాటికీ డిగ్రీ పూర్తి చేసి ఉండాలని ఎన్నికల సంఘము ప్రకటించిన ఫారం 18 నమూనాలో ఆన్ లైన్లో కానీ, మాన్వాల్లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విచారణ సమయంలో ఒరిజినల్ డిగ్రీ సంబంధిత సర్టిఫికెట్ చూపించాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ముత్తయ్య పాల్గొన్నారు.

### నాచారంలో సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు




దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలోని నాచారం గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్ లో వై ఆర్ జి కేర్ ఆధ్వర్యంలో బుధవారం ఎయిడ్స్, క్షయ, మొదలగు సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్త పరీక్షలను నిర్వహించారు అనంతరం మెడికల్ ఆఫీసర్ సునీత మాట్లాడుతూ హెచ్ఐవి అనేది అంటువ్యాధి కాదని ఎయిడ్స్ అనేది నాలుగు రకాలుగా సాగుతుందని అన్నారు ఈ క్రమంలోనే సురక్షితం లేని లైంగిక సంబంధాలు, రక్త మార్పిడి, కలుషిత సూది ఇంజక్షన్లు హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని తెలిపారు ఈ దిశలోనే ఏ ఆర్ టి మందులు వాడుతున్న వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుండి 4000 రూపాయలు పెన్షన్ వస్తుందని అన్నారు ఎయిడ్స్ వ్యాధి చాప కింద నీరులా విస్తరిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి జాగ్రత్తలు వహించాలని కోరారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఏడాదికొకసారి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుజాత, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశ వర్కర్ సుజాత,సులోచన, లింక్ వర్కర్ కవిత,స్వప్న, గ్రామ యువకులు పాల్గొన్నారు.

### సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో బుధవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.సూర్య దినపత్రిక నూతన సవంత్సర క్యాలెండరు ను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో మాచర్ల శ్రీనివాస్, కూచిపూడి బాబు,చింతల కృష్ణ, బల్లెం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### దమ్మపేట లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు హుళక్కేనా

దమ్మపేట. సూర్య (మేజర్ న్యూస్ )–గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్పెషల్ డవలప్మెంట్ ప్రక్రియలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు వద్ద నుండి ప్రత్యేక నిధులను తీసుకువచ్చి సుమారు 5 కోట్ల రూపాయలతో మండల కేంద్రంలోని జయలక్ష్మి టాకీస్ వద్ద నుండి మందలపల్లి వరకు సుమారు మూడున్నర కిలోమీటర్లు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో సెంట్రల్ లైటింగ్ పనులకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభోత్సవం నిర్వహించి లైటింగ్ పనులను మొదలుపెట్టేరు ఈ క్రమంలోనే ఎన్నికల కోడ్ రావడంతో సెంట్రల్ లైటింగ్ పనులను అర్ధంతరంగా నిలిపివేశారు ఎన్నికల అయిన తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఇంతవరకు సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభానికి శ్రీ కారం చుట్టా లేదు హామీలకే పరిమితమయ్యాయి, సెంట్రల్ లైటింగ్ పనులు ఏర్పాటుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తారా అనే ఆలోచనలో పట్టణవాసులు అయోమయంలో ఉన్నారు ఆర్భాటంగా ప్రారంభోత్సవాలు చేశారు కానీ పనుల కార్యరూపం దాల్చటంలో అలసత్వం ఎందుకు జరుగుతుంది అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇది కార్యరూపం దాల్చడం హుళక్కెనని ప్రజలు బహుబాటంగానే చర్చించుకుంటున్నారు.



# మాదిగ జేఏసీ అధ్వర్యంలో ఛలో - ఢిల్లీ

**- ఫిబ్రవరి 1,2 వ తేదీల్లో నిరసన, ధర్నా కార్యక్రమాలు**

**-మాదిగ జేఏసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వర రావు..**



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) - ఎస్సీ వర్గీకరణ,మాదిగలకు పన్నెండు శాతం రిజ్వేషన్లు సాధనకై మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు,మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవి నాయకత్వంలో ఫిబ్రవరి ఒకటి,రెండు తేదీలలో ఛలో- ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వర రావు కోరారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత మూడు దశాబ్దాలుగా మాదిగ ఉద్యమం దాని భావ దారిద్ర్యపు పోకడలను నిరసిస్తూ అలాగే తెలంగాణ ఉద్యమ నాయకుడిగా ముందు వరుసలో నిలబడి తెగించి కొట్లాడి వందల కేసులు,జైలు జీవితం కూడా గడిపి వెన్ను చూపక ఆంధ్రా పాలకులపై తిరుగుబాటు వెగుర వేసి చిత్త శుద్ధితో లక్ష్యం వైపు నడిచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన స్వరాష్ట్ర సాధకుడు డా. పిడమర్తి రవి తెలంగాణలో ఎస్సీల ఉమ్మడి రిజ్వేషన్ల ను ఏ బీ సీ డీ గ్రూపులుగా వర్గీకరిస్తే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు అన్యాయం జరుగుతుందని గ్రహించి,ఉమ్మడి రిజ్వేషన్ల ను జనాభా దామాషా ప్రకారం పంచాలని,మాదిగలకు పన్నెండు శాతం రిర్వేషన్లు కావాలని డిమాండ్ చేస్తూ మాదిగ జేఏసీ నీ ఏర్పాటు చేసి గత పది సంవత్సరాలుగా భవిష్యత్ తరాల బాగుకోసం పోరాడుతున్నామని తెలిపారు.గతంలో ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అని కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీల ఉమ్మడి రిజ్వేషన్ల ను విభజిస్తామని నమ్మబలికి ఇప్పుడు కమిటీ వేస్తామని చెప్పడం మాదిగ ఉద్యమాన్ని నీరుగార్చడమే అన్నారు..కాబట్టి ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ సేవలు మరువలేనివి

**- ఉప్పాక పంచాయతీ సర్పంచ్ పూనెం సుజాత**



పినపాక సూర్య (మేజర్ న్యూస్)-నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు మరువలేనివని ఉప్పాక పంచాయతీ సర్పంచ్ పూనెం సుజాత అన్నారు. బుధవారం పినపాక మండలం ఉప్పాక గ్రామం లోని 100 మంది నిరు పేద విద్యార్థులకు దుప్పట్లు స్వేటర్లు, బొమ్మలు, సబ్బులు, పేస్ట్ లు, పౌడర్స్, స్నాక్స్ , గిఫ్ట్ పాకెట్స్ లను సర్పంచ్ పూనెం సుజాత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ నూప ఇశ్రాయేలు, పినపాక, కరకగూడెం మండలం జిఎస్ఎస్ లీడర్ పాస్టర్ పండా సుందర్ రావు, సంస్థ ప్రతినిధులు స్టీవెన్ , విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-శ్రీరామ జన్మభూమి అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని బుధవారం టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేపట్టారు.కాషాయపు జెండాలు చేత పట్టి,మహిళలు సాంప్రదాయక దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అయోధ్యలోని అక్షింతలను ఊరేగింపుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ర్యాలీ తీసి రామనామ స్మరణతో అక్షింతల విశిష్టతను వివరిస్తూ గ్రామాల్లోని పురవీధుల్లో తిరుగుతూ ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో ఈనెల 22వ తారీఖున బాల శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారని!ఆ రోజున ప్రతి ఒక్కరూ ఇంటి ముందర దీపాలు వెలిగించి,అక్షింతలను శిరస్సుపై జల్లుకొని పెద్దవారి ఆశీస్సులను పొందాలని తెలిపారు.ఇలా చేయడంతో అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో స్వయంగా భాగస్వాములవుతామని తెలిపారు.ఈ అక్షింతల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉమా సురేందర్ ,గ్రామస్తులు, పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై పాల్వంచ పట్టణంలో విస్తృత ప్రచారం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )- పట్టణ పరిధిలోని నటరాజ్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ వారి సహకారంతోటి పోలూరి రాము జానపద కళాబృందం హెచ్ఐవి ఎయిడ్స్ పై పల్లె సుద్దుల కళారూపాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎలా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన , సుఖ వ్యాధులు , నిరోద్ ప్రాధాన్యత ఏ ఆర్ టి మందుల యొక్క ప్రాముఖ్యత ఐ సి టి సి ల ప్రాముఖ్యత మొదలగు అంశాల పైన కళారూపాల ద్వారా వివరిస్తూ 1097 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి పైన చెప్పినటువంటి విషయాలన్నిటిపైన , సందేహాలు ఉన్న సలహాలు తీసుకోవచ్చన్నారు . ప్రతి ఒక్కరు కూడా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని ఒకవేళ ఎవరికైనా ఉండి ఉంటే వారి జీవిత కాలాన్ని పెంపొందించుకునేందుకు ఏఆర్టి మందులు వాడి ఆరోగ్యంగా ఉండొచ్చని వివరించారు. హెచ్ఐవి అనేది ముఖ్యంగా జీవిత భాగస్వామితో కాకుండా పరాయి వ్యక్తుల తోటి రక్షణ లేకుండా సెక్స్ చేయడం వల్ల వస్తుందని అలా చేయకూడదని కళారూపాల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో చూపెట్టటం జరిగింది . ఈ కార్యక్రమంలో సెక్యూర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఓఆర్ డబ్ల్యు శారద కళాకారులు పోలూరి రాము, ఆరంపుల సతీష్, గుడిపాటి పుల్లారావు ,కొచ్చర్ల గురవయ్య, లలిత తదితర కళాకారులు పాల్గొన్నారు.

## భరోసా ట్రస్ట్ ఆధ్వర్యంలో సుజాతకు ఆర్థిక సహాయం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )- మండలంలోని అనుశక్తినగర్ గ్రామానికి చెందిన కండె సుజాత గత కొద్దీ రోజులుగా గుండెకు సంబందించిన వ్యాధితో భాద పడుతున్న విషయం తెలుసుకొని ఆమెకు అశ్వాపురం భరోసా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ 4 వేలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా భరోసా ట్రస్ట్ సభ్యులు బాజీ మాట్లాడుతూ.. భరోసా ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితిలో బాధితులకు ఆర్థిక సహాయంతో పాటు, బ్లడ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతోందని, భరోసాకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరు భరోసా ట్రస్ట్ తరపున ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్, డాక్టర్ అర్జున్, షఫీ ఖాన్, వెంకట్ ఎస్కే మస్తాన్, ఎస్కే బడే మియా, ఎస్కే అన్సారీ, ఎస్కే నాగులమిరా, ఎస్కే బాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు 4వ తరగతి విద్యార్థులు అర్హులు

**- జనవరి 20వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలి**

**- టి .వెంకటేశ్వర రాజు...వెల్లడి**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )-2024 - విద్యా సంవత్సరం గాను తెలంగాణ సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ శాఖ జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి(5 టీజీ సెట్ 2024 ) ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జై జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.ఇందుకు సంబంధించి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని, అర్హత ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా రూపాయలు వంద రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని గురుకులాల్లో మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి టి. వెంకటేశ్వరరాజు తెలిపారు.

## పట్టుబడిన వాహనాల వేలం

**-ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ జయశ్రీ**

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు సారా కేసులలో పట్టుబడిన వాహనాలను వేలం పాట నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సి ఐ జయశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం కొత్తగూడెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లో ఉదయం 11 గంటలకి వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొన్న దలచినవారు వారు ఉదయం 11 గంటల లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వేలం పాటలు పాల్గొని వాహనాలు కొనుగోలు చేసేవారు తమ ఆధార్ కార్డు, పాన్ కార్డ్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

## రాంమూర్తి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.

**- రాంమూర్తి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం**

పినపాక సూర్య (మేజర్ న్యూస్)-పినపాక మండలం అమరవరం గ్రామంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పర్యటించారు.ఈ పర్యటన లో భాగంగా అమరావరం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త కుర్సం రాంమూర్తి మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుర్సం రాంమూర్తి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవీందర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# బోశాల రమేష్ సేవలు చిరస్మరణీయం

**-సంతాప సభలో ఎమ్మెల్యే కోరం, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ఒక బ్యాంకు ఉద్యోగి గానే కాకుండా తనకు తెలిసిన వారికి ఏ కష్టం వచ్చినా తాను న్నానంటూ బోశాల రమేష్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లు అన్నారు. అనారోగ్యకారంగా ఇటీవల మృతి చెందిన ఎస్బిఐ ఉద్యోగి బొశాల రమేష్ సంస్మరణ సభలో వారు మాట్లాడారు. బ్యాంకులో చిరు ఉద్యోగా తన జీవితాన్ని ప్రారంభించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన రమేష్ పలువురికి ఆదర్శవంతుడు అయ్యాడని వారు పేర్కొన్నారు. అతి చిన్న తరంలోనే ఉద్యోగంలో చేరి యూనియన్ నాయకుడిగా ఎదిగి తోటి ఉద్యోగులకు చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ సంస్కరణ సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత రత్న అవార్డు గ్రహీత మేకల శ్యాం మాదిగ, డాక్టర్ మంతెన వసంతరావు లు అధ్యక్షత వహించగా దళిత కళాకారులు గోశాల రమేష్ చేసిన సేవలను కొనియాడుతూ గీతాలు ఆలపించారు. అనంతరం రమేష్ కుటుంబానికి ఏ ఆపద వచ్చిన తామున్నామంటూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గణేష్, మాజీ కౌన్సిలర్ యాకూబ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ దానియల్,మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, ఆదివాసి అడ్వకేట్ ఫోరం నాయకులు సువర్ణపాక సత్యనారాయణ దొర, స్థానికులు మల్లేశ్వరి సాతెల్ల గిరి, అందే భారత్, తెలంగాణ ఉద్యమ నాయకులు గోశాల దుర్గారావు మాదిగ, నేలమర్రి నాగరాజు మాదిగ, కుక్కల ఈశ్వర్, మూడు శ్రీనివాస్, సత్తన్న, కొత్తపెల్లి యాదగిరి, చింటూ,మేకల రమేష్, మేకల కృష్ణ, నేలమర్రి వెంకన్న, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**ఖమ్మం (సూర్య బ్యూరో)**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి 1%--11--%2020 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు నమోదుపై రిటిర్నింగ్, సహాయ రిటర్నింగ్, ఏఇఆర్ఓలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగబోవు ఉప ఎన్నికకు సంబంధించి ఓటరు జాబితా రూపొందించాల్సి ఉన్నందున ఎన్నిక నిర్వహణకు తాజా ఎలక్టోరోల్ రూపకల్పనకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేశారన్నారు. ఇట్టి షెడ్యూల్ మేరకు 30 డిసెంబర్, 2023 న పబ్లిక్ నోటీస్ జారీకాగా, 6 ఫిబ్రవరి, 2024 వరకు ఫారం-18 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 24 ఫిబ్రవరి, 2024న డ్రాఫ్ట్ ఎలక్టోరోల్ ప్రచురణ, 24 ఫిబ్రవరి, 2024 నుండి 14 మార్చి, 2024 వరకు అభ్యంతరాల స్వీకరణ, 29 మార్చి, 2024 వరకు అభ్యంతరాల పరిష్కారం, 4 ఏప్రిల్, 2024న తుది ఎలక్టోరోల్ ప్రచురణ ఉంటుందన్నారు.. అర్హత తేదీ 1 నవంబర్, 2023 కు కనీసం 3 సంవత్సరాలకు ముందు గ్రాడ్యుయేషన్, తత్సమాన అర్హత పూర్తి చేసియుండాలన్నారు. ప్రస్తుతం గ్రాడ్యుయేట్‌గా నమోదు అయిన వారు, క్రొత్తగా నమోదు అయే వారు అందరూ ఇప్పుడు తాజాగా నమోదు కావాలన్నారు. దరఖాస్తు ఫారం-18 ద్వారా మాన్యువల్ గాను, వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్‌లో గాని నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు. నమోదుకు దరఖాస్తుతో పాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత ధృవీకరణ ప్రతి గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించాలని, ఫోటోగ్రాఫ్, అసెంబ్లీ నియోజకవర్గ ఎపిక్ కార్డ్ ప్రతి జతచేయాలన్నారు. ఓటరు నమోదు దరఖాస్తులతో



సమర్పించిన సర్టిఫికేట్లను క్షుణ్ణంగా పరిశీలించి వారి వారి స్థాయిలో అప్రువ్ చేయాలన్నారు, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతిఒక్కరు ఎలక్టోరోల్ లో నమోదయ్యేలా ఓటరు నమోదు శాతం పెంపొందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్థాయిలో చేపట్టవలసిన ప్రక్రియను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం, కల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారులు గణేష్, అశోక్ చక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥బి.మాలతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, మాస్టర్ ట్రైనర్ శ్రైలెందర్, తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్‌లు, ఎం.పి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకు మంచమ్మకు నివాళ్లు ఆర్పించిన నాయకులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి (కారేపల్లి డిసెంబర్ 17)మండల ఉసిరికాయలపల్లి మాజీ ఉపసర్పంచ్ కొమ్ము వెంకన్న మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు కొమ్ము ఆకుమంచమ్మ సంస్మరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఆకుమంచమ్మ సంస్మరణ కార్యక్రమానికి సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు,బోడ సేట్రాం, దారావత్ వినోద్,గుగులోత్ భీముడు హాజరై చిత్రపటం వద్ద నివాళ్లు ఆర్పించారు. మృతురాలి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్డిబోయిన జగ్గయ్య, ఎస్‌కె.జానీ, వీరునాయక్, పచ్చిపాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



ఖమ్మం,(సూర్య బ్యూరో) అర్హులందరికి ప్రభుత్వ పథకాల లబ్ది అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 12 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున రూ. 12,01,392 లను అందజేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కూసుమంచి ఎంపిడివో ఆర్. రమాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యువత దుర్వ్యసనాలు దూరంపెట్టి క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలి





**-డీసీఎం ఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )- యువత దుర్వ్యసనాలకు గురికాకుండా, క్రీడలపై ఆసక్తి చూపుతూ, క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డీసీఎం ఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని రాజాపురంలో కీ.శే. వజ్జా వెంకటేశ్వర్లు, తాటి సమ్మయ్య జ్ఞాపకార్థం 5 రోజులు లికొమరం భీమ్ క్రికెట్ టోర్నమెంట్‌లి నిర్వహించారు. మంగళవారం రాత్రి విజేతలకు కొత్వాల బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం వలన, వారు రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా వారికి క్రీడల రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. క్రీడల్లో పాల్గొనడం వలన యువతలో దాగి వున్నా శక్తి సామర్థ్యాలు బయటకి వస్తాయని కొత్వాల అన్నారు.:ప్రథమ బహుమతి పుల్లాయిగూడెం క్రీడా జట్టుకులిషిల్డుతోపాటు 15,116 /- రూపాయల నగదు, రెండవ బహుమతి ఆర్గనైసింగ్ క్రీడా జట్టుకు షిల్డుతోపాటు 10,116 /- రూపాయల నగదు, తృతీయ బహుమతి ,చింతపెంటిగూడెం క్రీడా జట్టుకు షిల్డుతోపాటు 5,116 /- రూపాయల నగదు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జెడ్పీటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సర్పంచ్ బొర్రా వీరకుమారి, ఎంపిటిసి అచ్చా శోభారాణి, నాయకులు కల్తీ చెంచయ్య, కట్టా సోమయ్య, వాసం రాములు, ఎస్కె అంకంష్ పాషా, ఎస్కె ఖాసీం, కల్తీ ఆదినారాయణ, బొబ్బిశెట్టి శ్రీనివాసరావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, టోర్నమెంట్ నిర్వాహకులులి, తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సమావేశం

**ప్రగతి నివేదికలు చదివి వినిపించిన అధికారులు.**



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :మూడు నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైన అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా సాగింది. వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. పలువురు ప్రజా ప్రతినిధులు తమ తమ గ్రామాలో నెలకొన్న సమస్యలను సర్వ సభ్య సమావేశ%శీ% దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన సమాచారాన్ని పిఆర్ ఏ ఈ తనకు చెప్పటం లేదని ఎంపీపీ వరలక్ష్మి అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. మరసకుంట గ్రామంలో గత కొన్ని రోజుల నుండి నీళ్లు రావడం లేదని ఎంపీటీసీ గుగులోత్ లచ్చి రా%శీ% నాయక్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రేషన్ దుకాణాల్లో తూకాల్లో తేడాలు వస్తున్నాయని ఆయన అధికారుల దృష్టికితీసుకొచ్చారు. అక్రమ మట్టి తవ్వకాలపై నిఘ పెట్టాలని జడ్పిటిసి బాధావత్ బుజ్జి కోరారు. విద్యుత్, ఉపాధి హామీ, హరితహార%శీ% తదితర వాటిపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరె%శీ% వరలక్ష్మి, జడ్పిటిసి బాదావత్ బుజ్జి, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాస్ రావు, ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ, వివిధ శాఖల అధికారులు సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో నయా దందా...!!??

- ఆక్రమించు...అడ్డంగా నిర్మించు...
- అడిగేవారు... ఆపేవారు లేరుగా...
- జిల్లా అధికారులను కొనేశామన్న బరి"తెగింపు"






**చుంచుపల్లి, సూర్య,(మేజర్ న్యూస్)** –భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నయా దందా జరుగుతోంది సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కొలువై ఉన్న ఈ ప్రాంతంలో ఆక్రమణలు అక్రమ కట్టడాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. ఇదేంటండి ప్రశ్నించే వారికి తమ డబ్బు బరువును చూపిస్తూ ఎంచక్కా నిర్మాణాలు చేసుకుంటున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలోని చుంచుపల్లి మండలంలో ఒకవైపు ఆర్ అండ్ బి రోడ్డును మరోవైపు కల్వర్టును ఆక్రమణలు చేసి అద్భుతంగా ఒక నగల దుకాణం బంగారంగా వెలిసింది. ఇది అక్రమ నిర్మాణం అని అధికారులు చర్యలు తీసుకోవాలని దాదాపు అన్ని పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ ఈ ఏ ఒక్క అధికారి కనీసం చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. ఈ విషయమై లోతుగా పరిశీలిస్తే సదరు ఆ ప్రాంతం ఒక గిరిజన మహిళదిగా తెలిసి, ఆ మహిళను బూచిగా చూపిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అపార్ట్మెంట్ల వ్యాపారం చేసే ఒక అధినేత ఇటీవల కాలంలో కొత్తగా తెరమీదకు వచ్చిన పార్టీకి చెందిన నాయకుడు చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని చిన్న బజార్ పెద్ద బజార్ గణేష్ టెంపుల్ ఏరియాల్లో రోడ్లు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ సైడ్ డ్రైన్ల నిర్మాణం పేరుతో ఎంతమంది నెత్తి నోరు బాదుకున్న వినకుండా నిర్మాణాలు చేపట్టారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో అధికారం మార్పిడి జరిగిన తర్వాత అది ఇంకాస్త ఎక్కువ అయిపోయింది. తొలుత నిర్మాణం జరుగుతున్నప్పుడే ఈ నిర్మాణం అక్రమమని, అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంతగా వార్తలు రాసినప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదు. ఈ రకంగా ఆక్రమణదారులను, కబ్జాలను, జిల్లా అధికారులే ప్రత్యక్షంగా పరోక్షంగా కాసులకు కక్కుర్తి పడి ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు సైతం బలంగా వినవస్తున్నాయి. ఈ విధానమే జిల్లాలో కొనసాగితే భవిష్యత్తులో జాతీయ రహదారులను సైతం అడ్డంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేసే అవకాశం కూడా లేకపోలేదు. నియమ నిబంధనలు అందరికీ వర్తింపచేసేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎవరికి ఇష్టం వచ్చిన విధంగా వాళ్లు నిర్మాణాలు చేసుకుంటూ వెళ్లిపోతారని గుసగుసలు వినవస్తున్నాయి. చుంచుపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై కచ్చితంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకొని పక్షంలో దీన్ని అదునుగా చూసుకొని మరి కొంతమంది రెచ్చిపోయే ప్రమాదం సైతం లేకపోలేదు. ఈ విషయంలో కనీసం ఆర్ అండ్ బి అధికారులు నేషనల్ హైవే అధికారులు ఒక్కసారి పరిశీలించి కల్వర్టు అక్రమ నిర్మాణం పై జాతీయ రహదారి నీ ఆక్రమించుకొని నిర్మించిన సదరు నగల దుకాణం పై నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గంలో ఆక్రమదారుల అరాచకాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో జిల్లా అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

## ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాసం

**– 11 మంది ఎంపీటీసీలు ఏకపక్షంగా వ్యతిరేకం**



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్ ): టేకులపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు భూక్యా రాధ పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. కొత్తగూడెం ఆర్ డీ ఓ శిరీష బుధవారం టేకులపల్లిలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అవిశ్వాసం నెగ్గింది. మండలంలో మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వారిలో 11 మంది ఎంపీటీసీలు ఎంపీపీకి వ్యతిరేకంగా కొత్తగూడెం ఆర్ డీ ఓ కు నెలరోజుల క్రితం అవిశ్వాసంపై లేఖ ఇచ్చారు. తీసుకున్న ఆర్ డీ ఓ బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు సభ్యులకు నోటీసులు ఇచ్చారు. దీనితో సమావేశానికి ఎంపీపీకి వ్యతిరేకంగా ఉన్న సభ్యులు మాత్రమే హాజరవ్వగా ఎంపీపీ రాధ తో పాటు మరో ఇద్దరు సభ్యులు గైర్హాజరు అయ్యారు. చేతులు ఎత్తే విధానంతో ఆర్ డీ ఓ వోటింగ్ నిర్వహించారు. మొదట అవిశ్వాసానికి అనుకూలంగా ఉన్నవారు చేతులు ఎత్తాలని కోరగా హాజరైన 11 మంది చేతులు ఎత్తారు. వ్యతిరేకంగా కూడా వోటింగ్ నిర్వహించగా ఎవరు చేతులు ఎత్తక పోవడంతో అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటించారు. ఆర్ డీ ఓ మాట్లాడుతూ సమావేశం కాపీని జిల్లా కలెక్టరుకు పంపిస్తామని, అంతరం అక్కడి నుంచి వారు రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారని, ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరబాబు, తహసీల్దార్ కృష్ణవేణి పాల్గొన్నారు.



## కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ




కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు అధికారులను పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో నిరంతరం పెట్రోలింగ్,బ్లూకోల్ట్స్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఈ సందర్భంగా తెలిపారు.



## తాళ్ల ముత్యాలు మృతికి నివాళులు అర్పించిన సిపిఎం



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):–సిపిఎం సీనియర్ పార్టీ సభ్యులు కుర్రాజులగుట్ట శాఖ మాజీ సెక్రటరీ కామ్రేడ్ తాళ్ల ముత్యాలు గుండెపోటుతో మరణించారు. కామ్రేడ్ తాళ్ల ముత్యాలు మృతదేహంపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కామ్రేడ్ తాళ్ల ముత్యాలు సిపిఎం పార్టీ పట్ల విశ్వాసంతో పనిచేసిన కార్యకర్త అని అన్నారు. ఆమె మృతి పార్టీకి, ఆమె కుటుంబానికి తీరని లోటని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,నాదెళ్ల లీలావతి,పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, ఉస్తేల జ్యోతి, డి. సీతా లక్ష్మి, కుంజా శ్రీనివాసరావు,కొర్రజులగుట్ట శాఖా కార్యదర్శి కాపుల లక్ష్మి, ఏఎంసీ కాలనీ శాఖ కార్యదర్శి అల్లాడ సత్యవతి, రాజుపేట శాఖ కార్యదర్శి కాకా రమణ, కెవిపిఎస్ నాయకులు కాపుల దుర్గారావు, రమ, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

## జిఎం ఆఫీసు ముందు గుడిసె వాసుల ధర్నా




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని రాజీవ్ నగర్ శివారు ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలపై సింగరేణి సంస్థ సెక్యూరిటీ సిబ్బంది అనుచితంగా ప్రవర్తిస్తున్నారంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి జిఎం కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్ నబీ మాట్లాడుతూ ఇ ళ్ళలో పురుషులు లేని సమయం లో మహిళ ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమి అనే పేరు తో రెవెన్యూ, ఫారెస్ట్ భూమి పేరుతో అటవీ శాఖ అధికారులు,మున్సిపల్ స్థలం అని మున్సిపాలిటీ,సింగరేణి స్థలం అని సింగరేణి సంస్థ వారు గుడిసె వాసుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గుడిసె వాసులకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో త్రాగు నీరు,విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా సింగరేణి ఎస్ ఓ టు జీ ఎం మల్లయ్య కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆలెటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, హుస్సేన్, కౌసల్య వీరభద్రం, కోటమ్మ సుజాత రాణి సంతోష,మల్లయ్య,రాజు,పాషా,విజయ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థులు గా అద్దంకి దయాకర్.బల్మూరి వెంకట్.

**– కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికికృతజ్ఞతలు తెలిపిన పేటేటి**



ములకలపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పూసుగూడెంపంచాయతీ సుబ్బనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు ఎండీ. అంజుమ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పేరు ఖరారైనా అయిన అద్దంకి దయాకర్ కి , బల్మూరి వెంకట్ కీ ములకలపల్లికాంగ్రెస్ పార్టీనాయకులు పేటేటి. నరసింహారావు కేక్ కట్ చేసి హార్దిక శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జూబ్బురి. గోపాలరావు,. ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు పాలకుర్తి. రవి,. యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు జహిరుద్దీన్ , మండల మహిళా అధ్యక్షురాలు బూరుగుపల్లి. పద్మ,. సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు, బుగ్గరాపు. సత్యనారాయణ గారు. సున్నం. రాంబాబు ,బానోత్. అమర్సింగ్ , వేముల రాంబాబు, సున్నం. నాగరాజు,భాస్కర్ పాల్గొన్నారు.

# పొంగులేటి కార్యాలయంలో ఘనంగా సంక్రాంతిసంబరాలు



చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )–చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆట పాటలతో ఘనంగా నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథులుగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రావు, దయాకర్ రెడ్డి, చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాల నుండి సింగరేణి కార్పొరేట్ , కొత్తగూడెం ఏరియాల నుండి ఉద్యోగులు మహిళలఉద్యోగులు, చుట్టుపక్కల గ్రామాల మహిళా మణులు పాల్గొన్నారు, మహిళలకు త్రోబాల్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది, పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో గెలిచిన వారికి బహుమతు లు అందచేశారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం లో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదా లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , తూము చౌదరి, కోత్వాల్ శ్రీనివాస్,ఆళ్ళ మురళి,నాగేంద్ర త్రివేది, జానకి రెడ్డి, ఎర్రం శెట్టి ముత్తయ్య, గంగాధర్ , మోహన్ రావు, శేఖర్, చీకటి కార్తీక్ ఐఎన్టియుసి నాయకులు ఎం.డి రజాక్, ఏం ప్రభాకర్, జై బి మోహన్ కాంగ్రెస్ ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు, మిత్రులు, శ్రేయోభిలా షులు, తదిత రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే జారేతో సూర్య క్యాలెండరు ఆవిష్కరణ



ములకలపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )– ములకలపల్లి మండల సుబ్బనపల్లి గ్రామంలో బుధవారం అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ సూర్య పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ములకలపల్లి ఎస్ఐ రాజమౌళి ,సర్పంచ్ లు,కాంగ్రెస్ నాయకులూ ,కార్యకర్తలు పాల్గోన్నారు.

# యువత క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలి



**–ఎంపీపీ మంజు భార్గవి , వైస్ ఎంపీపీ ఎల్లయ్య, ఎస్సై రతీష్ ,**

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)ఆళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి మెగా క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఈ మెగా టోర్నమెంట్లో ఉమ్మడి ఆళ్లపల్లి గుండాల మండలాలతో పాటు ప్రత్యేక ఆహ్వానిత మండలం అయిన టేకులపల్లి మండలాలకు చెందిన సుమారు 36 జట్లు క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి బుధవారం జరిగిన ఫైనల్స్ లో విన్నర్ గా టేకులపల్లి మండలం పాతర్లగడ్డ గ్రామానికి చెందిన జట్టు విన్నర్గా నిలవగా ఆళ్లపల్లి మండలానికి చెందిన రాఘవాపురం జట్టు రన్నర్ ఆఫ్ గా నిలిచాయి. ఈ టోర్నమెంట్ను మండల కేంద్రానికి చెందిన వ్యాపారస్తుల సహకారంతో నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపార. ప్రథమ బహుమతిగా నిలిచినటువంటి పాతర్లగడ్డ జట్టుకు 15000 రూపాయలు ప్లస్ షీల్డ్ అలాగే రెండో స్థానంలో నిలిచిన రాఘవపురం జట్టుకు పదివేల రూపాయలు ప్లస్ సీల్డ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రాఘవపురం జట్టుకు చెందిన శేఖర్ లకు స్థానిక ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య వార్డు సభ్యులు ఎండి ఖయ్యూం స్థానిక ఎస్సై రితీష్ గ్రామ పెద్దలు గౌరిశెట్టి శ్రీనివాసరావు నరేడ్ల వెంకన్న ముక్తార్ ఉస్సేన్ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని క్షణికావేశానికి లోనైఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. యువత ఈడల పట్ల ఆసక్తితో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఈ క్రీడా పోటీలకు సహాయ సహకారాలు ఇచ్చినటువంటి గ్రామ పెద్దలకు వ్యాపరస్తులకి మాజీ ఉపసర్పంచ్ ఎండి ఖయ్యూం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఎండిఖలీల్ చింతచింటూనిట్టప్రవీన్, రఫి,సల్మాన్, ఫారూఖ్, అఫ్రోస్, ఇమ్రాన్,తేజ,తదితరులు పాల్గొన్నారు.



# మోటాపురం పంచాయతీ సర్పంచ్,కార్యదర్శి పై విచారణ

## -హజరు కానీ సర్పంచ్ పై గ్రామస్తులు అగ్రహం

## -నోటీసులు జారీ చేశాం.... మండల పంచాయతీ అధికారి శివ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మోటాపురంలో గ్రామపంచాయతీ సర్పంచ్ రాంబాయి, కార్యదర్శి యం.నరసింహరావు పై వచ్చిన ఆరోపణల పై బుధవారం మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ విచారణ చేపట్టారు.గ్రామ పంచాయతీ లో అధికార దుర్వినియోగం,నిధుల వినియోగం పై సర్పంచ్, కార్యదర్శి లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఎంపీడీఓ కు ఫిర్యాదు చేసిన విషయం విధితమే.ఈ మేరకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు.పలు రికార్డులను పరిశీలించారు.కాగా పంచాయతీ సర్పంచ్ రాంబాయి విచారణ కు హజరు కాకపోవటంతో గ్రామస్తులు అగ్రహం వ్యక్తం . చేశారు.గ్రామంలో చేసిన పలు అభివృది పనుల లో నాణ్యత లోపించిన విషయం,రహదారుల వెంట మరం పోయకపోవడం లాంటి తదితర విషయాలను గ్రామస్తులు విచారణ అధికారి క్షేత్రస్థాయిలో చూపించారు. ఇరువురు పై వచ్చిన పలు ఆరోపణలపై గ్రామస్తులు ఇచ్చిన స్టేట్మెంట్ను రికార్డు చేసుకున్నారు. సర్పంచ్ ప్రభుత్వ స్థలమును ఆక్రమించుకున్న స్థలమును పరిశీలించారు. వెంటనే సర్పంచ్ కార్యదర్శుల ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి శివ



మాట్లాడుతూ... గ్రామస్తుల ద్వారా అందిన పలు విషయాలను నివేదికను ఎంపీడీవో డిపిఓ కు అందించనున్నట్లు తెలిపారు. విచారణకు హాజరుకాని సర్పంచ్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావెళ్ళ కృష్ణారావు, బుల్లినేని వెంకటేశ్వర్లు,బి వాసు,చావ వినోద్,ఏలూరి మురళి,కే నాగేశ్వరరావు, ఇంటూరి రవి,చావా అజయ్ కుమార్,కిరణ్,వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేసి కృష్ణను కలిసిన టి ఆర్ ఎస్ కె వి నాయకులు



**సూర్య మేజర్ న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,టిఆర్ఎస్కెవి జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల (ఆర్జేసి) కృష్ణ ను ఆపార్టీ అనుబంద విద్యుత్ కార్మిక సంఘం టిఆర్ఎస్కెవి ఖమ్మం జిల్లా నాయకులు బుదవారం మర్యాద పూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కార్మికుల కు నిరంతరం అండగా ఉండేది తమ సంఘం మాత్రమే అని అన్నారు. సంఘం ఆద్వర్యంలో అధికారుల సహకారంతో ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించు కున్నా మని తెలిపారు. భవిష్యత్ లోనూ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి క్రమ శిక్షణ తో ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా సంఘం ప్రతినిదులు భవిష్యత్తు లో బాద్యత తో నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ ఉపేందర్, యు. శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు ఎస్. కె.షరీఫ్, ఖమ్మంటౌన్ డివిజన్ అధ్యక్షులు గుడిసె రమేష్, రూరల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు...

# మున్నేటిలో మునిగి సిపిఐ కార్యకర్త మృతి

## -నివాళులర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్లు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ కార్యకర్త, మత్స్యకారుడు లింగనబోయిన ముత్తయ్య(60) మున్నేటిలో గల్లంతై బుధవారం మృతి చెందాడు. చేపల వేటగాడైన ముత్తయ్య ప్రతిరోజులాగానే తీర్థాల వద్ద మున్నేటిలో మంగళవారం వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. కాగా తెల్లవారుజామున వేటకు వెళ్లిన మత్స్యకారులకు అక్కడి చెక్ డ్యామ్ వద్ద చనిపోయి నీటిపై తెలియాడుతూ కనిపించాడు. గ్రామసులు మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వవ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆసుపత్రికి వద్దకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి, జిల్లా పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఇంటికి తీసుకువచ్చిన



మృతదేహాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటరామనర్సయ్య, మాజీ ఎంపిటీసీ కాలింగ మోహన్రావు సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య, కూతరు, కుమారుడు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో యువజన నాయకులు దేవరపల్లి వెంకటకృష్ణ, వార్డు మెంబర్ జంగాల ఉపేందర్, కొనకండ్ల వాసు, షాహిన్, తోడేటి సైదలు, లింగనమైన శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ... మంత్రి పొంగులేటి..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ది అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 12 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున రూ. 12,01,392 లను అందజేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మండల తాసిల్దార్ సంపత్ కుమార్, కూసుమంచి ఎంపిడివో ఆర్. రమాదేవి, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి



**తిరుమలాయపాలెం సూర్య మేజర్ న్యూస్ :**

తిరుమలాయపాలెం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంత్రి వెళ్లిన సమయంలో ఆస్పత్రిలో డాక్టర్లు ,సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే జిల్లా వైద్యాధికారి మాలతికి ఫోన్ చేసి తిరుమలయపాలెం ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లపై సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు .ఆస్పత్రిలో ఉన్న పలు రికార్డులను పరిశీలించిన అనంతరం అక్కడున్న రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధులకు హాజరుకాని సిబ్బందిపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీపీ మంగీలాల్ జడ్పీటిసి బెల్లం శ్రీనివాస్, తాహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ ఎంపీడీవో సుంచు శ్రీనివాస్, కాంగ్రెస్ డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ, రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఎంపీటీసీ గొళ రేణుక లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రవాణాశాఖ అధికారిని కలిసి వినతపత్రం అందించిన యూనియన్ నాయకులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

జిల్లా రవాణా శాఖ అధికారి ఎండి గౌస్ పాషా కి( సిఐటియు ,ఏఐఆర్టి డబ్ల్యూఎఫ్) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) లను రద్దు చేయాలని ఇది డ్రైవర్లకు వివర నష్టం కలిగి స్తుందని ఇంట్లో ఏదైనా ప్రమాదం జరిగితే ఏడేళ్లు జైలు శిక్ష పది లక్షల రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉంది కాబట్టి పెద్ద చేయాలని, అలాగే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై విక్రమ్ జిల్లా కార్యదర్శి, జిల్లా ఉపేందర్, ఉపాధ్యక్షులు రాందాస్, జిల్లా నాయకులు సాగర్, నాగేశ్వరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కోమటిరెడ్డిల బెదిరింపుల వల్లనే అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ నిరాకరణ

**-వెంటనే అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి**
**-లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తాం**
**- మాల మహానాడు వ్యవస్థాపకులు, రాష్ట్ర నాయకులు**
**-గుంతేటి వీరభద్రయ్య డిమాండ్**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 17 ఖమ్మం నగరం తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో ఏఐసిసి ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించి ఈరోజు చివరి నిమిషంలో అద్దంకి దయాకర్ ను ఎమ్మెల్సీ జాబితాను తొలగించడం చాలా విచారకరమని ఖమ్మం జిల్లా మాల మహానాడు విచారణ వ్యక్తం చేసింది ఇది ముమ్మాటికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ కుట్రలో భాగమేరని తెలంగాణ మాల మహానాడు తీవ్రంగా ఖండించింది కోమటిరెడ్డి వెంకటరెడ్డి బెదిరింపుల వలనే ఇది జరిగి ఉండొచ్చని కోమటిరెడ్డి బ్రదర్స్ ఓటు వేయలేమని చెప్పి ఉండవచ్చు. వారు ఓటు వెయ్యకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. దానికి నిరసనగా వేరే పార్టీలోకి జంపు అవుతారు అదే కాక వారితో పాటు మరికొందరిని మంత్రి పదవి రానివాళ్ళని డబ్బులు ఇచ్చి.మంత్రి పదవి ఆశపెట్టి బిజెపి లేదా బిఆర్ఎస్ లోకి దూకి పార్టీని పడగొడతారు అని అల్టిమేటం ఇచ్చి ఉంటారు ఈ ప్రమాదం కాంగ్రెసుకు ఉంది. కులం ప్రధాన కారణం సోదరులు కూడా వీరితో మంతనాలు జరిపి ఉండవచ్చు తిరుగుబాటు లేని కులం పరిస్థితి ఇట్లనే ఉంటది. నోట్లో ముద్ద గొంతులోకి జారే దాకా నమ్మకం లేదు పక్కవాడి నోట్లోని తెమడ నాకే బతకాలి అనుకునే బద్మాశ్ రాజకీయాలు చేస్తున్నారు కాంగ్రెస్ ను ఈ కోమటిరెడ్లు కొనసాగనివ్వరు మాలల మంచితనం బలహీనతగా చూస్తు న్నారు కారణం మాలలు కలిసి లేకపోవటమే.కండ్లముందు కండ్లకావరం చూస్తున్నా కదలిక లేకపోతే భవిష్యత్తు ఉండదు ఆలోచించి ప్రశ్నించేందుకు మార్గాలు వెతకండి.పోరుబాట చేద్దాం కలిసి పని చేద్దాం జై మాల జై భీమ్ అంబేద్కర్ కలలు కన్నా సమాజాన్ని నిర్మిద్దాం మాల మహానాడు వ్యవస్థాపకులు గుంతేటి వీరభద్రయ్య డిమాండ్ చేశారు.

# యాక్సిడెంట్ గురై అనారోగ్యంతో బాధపడుతున్న

**-కుక్కల శ్రీనుని పరామర్శించి**
**-ఆరోగ్య పరిస్థితుల గురుంచి అడిగి తెలుసుకున్న**
**-మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో ఇటీవల యాక్సిడెంట్ గురై బాధపడుతున్న కుక్కల శ్రీను ని వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్న కందాళ.అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ మత్స్య శాఖ చైర్మన్ ఎడవల్లి చంద్రయ్య, తోపాటు కుక్కల సైదమ్మ,లక్ష్మి లు మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందాళ వారి గృహాలను సందర్శించి వారి చిత్రపటాల కి పూలమాల లు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ వేముల విద్యార్థి హక్కులకోసం ప్రాణాత్యాగం

**-చేసిన గొప్ప విద్యార్థి నాయకుడు, - పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్ స్కాలర్ రోహిత్ వేముల వర్ధంతి సందర్భంగా ఫోటో కి పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ లు పాల్గొని మాట్లాడుతూ..రోహిత్ వేముల జాతి వివక్ష.. అవమానాలతో హత్యకు గురయ్యాడనీ,ఇన్నేళ్లు గడిచినా ప్రతిఘటనకు రోహిత్, నమ్మకానికి ఆయన తల్లి చిహ్నాలుగా నిలిస్తుందన్నారు. ప్రాణం పోయే వరకు పోరాడిన రోహితే మాలాంటి ఎంతోమంది యువత కి హీరోగా ఉంటారన్నారు.విశ్వ విద్యాలయాలకు ప్రపంచాన్ని కొత్త కోణంలో దర్శించేందుకు మార్గదర్శకాలుగా ఉపయోగ పడలని 27 ఏళ్ల వయస్సులో ఎంతో అనుభవం గడించిన రోహిత్ వేముల ఆత్మహత్య ఎన్నో ప్రశ్నల్ని మిగిల్చిందన్నారు.విద్యా రంగంలో దళితులపై విస్తృతంగా జరుగుతున్న వివక్ష, దౌర్జన్యాలను గ్రహించి వాటి వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు.విద్య ప్రధాన లక్ష్యం ఒక్కటే . మనిషిగా మార్చడం. కానీ బీజేపీ ప్రభుత్వం ఇవేవీ ఇవాళ అందకుండా ఉన్నత విద్యాలో మూఢనమ్మకాల పాఠాలను విద్య లో చేర్చి అడ్డుపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు శ్రీకాంత్, వాసు, లాల్ పాషా, చరణ్ విష్ణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మాదారంలో ముగిసిన తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని చెరువుమాధారం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా ముగిశాయి.బుధవారం రాత్రి విజేతలకు బహుమతులు అందించారు.కబడ్డీ పోటీలలో ప్రధమ స్థానం భక్తరామదాసు కబడ్డీ క్లబ్ చెరువుమాధారం జట్టు సాధించింది. రెండో స్థానం ను వారియర్స్ టీమ్ చెరువుమాధారం జట్టు గెలుచుకుంది.మూడో స్థానం లో అప్పలనరసింహాపురం టీమ్ దక్కించుకుంది. నాల్గవ స్థానం లో ముదిగొండ మండలం వల్లాపురం జట్టు కైవసం చేసుకుంది.అదే విధంగా ట్రాక్టర్స్ ట్రక్కు.రివర్స్ పోటీలలో మాదాల రాజు (ఆచార్ల గూడెం) ప్రథమ స్థానం,యం. నరేష్. ,రెండో స్థానం (చెరువు మాధారం). మోహినుద్దీన్,తృతీయ స్థానం,(చెరువుమాధారం), యన్. కిరణ్,నాల్గవ స్థానం(చెరువుమాధారం) లు దక్కించుకున్నాయి. వీరికి బుధవారం జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సూరేపల్లి శ్రీను,అమరగాని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకాని వెంకట్రావమ్మ మృతికి ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం

**-ఫోన్‌లో శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ నామ**
**-వెంకట్రావమ్మ మృతికి కొండబాల, కనకమేడల , చిత్తారు సింహాద్రి తదితరుల సంతాపం**



**ఖమ్మం, జనవరి 17 : సూర్య (మేజర్ న్యూస్ )**

బోనకల్ మండలంలోని నారాయణ పురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు సంఘం మండల అధ్యక్షులు కాకాని శ్రీనివాసరావు మాతృమూర్తి కాకాని వెంకట్రావమ్మ దశ దిన కర్మ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, కాకాని శ్రీనివాసరావు కు ఫోన్ చేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకట్రావమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి కలగాలని ఎంపీ నామ ఈ సంద˘ర్భంగా దైవాన్ని ప్రార్థించారు. దైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు.

**పలువురి సంతాపం**

కాగా కాకాని వెంకట్రావమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో పాటు ఎంపీ క్యాంప్ కార్యాల యం నుంచి పలువురు హాజరై, మృతురాలి చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించారు. కుటుంబ సభ్యు లను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్రం చేశారు. దైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పు కల్పించారు. కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు , కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు , రైతు సమన్వయ సమితి నాయకులు వేమూరి ప్రసాద్ , ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల బాబు , తన్నీరు రవి , ఇటికాల శ్రీను , చావా హన్మంతరావు , మంకెన రమేష్ , చీకటి రాంబాబు పాల్గొన్నారు.